రైత దేశానికి అభయం
వ్యవసాయమే ప్రగతి బాట

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

- సంచిక : 01
- సంచిక : 02
- తేదీ : 02-09-2024 మంగళవారం
- పేజీలు : 08


# ఆదిరైత

వ్యవసాయ పత్రిక

( టీ మీడియా అనుబంధం )




వ్యవసాయ యంత్రీకరణ | పంటల సమాచారం | వాతావరణ సూచనలు | ప్రభుత్వ పథకాలు | పశుసంరక్షణ | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధి భారత

Follow Us :

T MEDIA


# రైతులకు యూరియా యాప్ తిప్పలు




చుంచుపల్లి : రైతులకు ఎరువుల బుకింగ్ సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన Framework for Fertilizer Sale (FFS) విధానం చుంచుపల్లి మండల రైతులకు మాత్రం ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. మండల మ్యాపింగ్ సర్వర్‌లో పూర్తికాక పోవడంతో చుంచుపల్లి మండలం చూపించడం లేని కారణంగా యూరియా, డీఏపీ, 20:20 తదితర ఎరువుల కోసం రైతులు సుజాతనగర్ మండలంలో బుక్ చేసుకుని వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల యాప్‌లోనూ ఇదే తరహా సమస్య తలెత్తిందని రైతులు గుర్తు చేస్తున్నారు.
- అప్పట్లో ఇతర మండలాలకు వెళ్లి ఎరువులు తెచ్చుకోవాల్సి వచ్చిందని, మంత్రుల కలల్ని జేసుకుని అధికారులపై ఒత్తిడి అనంతరం చుంచుపల్లి మండల మ్యాపింగ్ అందుబాటులోకి వచ్చిందని చెబుతున్నారు.
- ఇప్పుడు మళ్లీ అదే సమస్య పునరావృతం కావడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## టెక్నికల్ సమస్యే : ఏవో రాజేశ్వరి



ఈ విషయంపై ఏవో రాజేశ్వరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టుగా పది జిల్లాల్లో ఈ విధానం అమలవుతోందని, సాంకేతిక సమస్య కారణంగా చుంచుపల్లి మండల మ్యాపింగ్ పూర్తి కాలేదని చెప్పారు. దీంతో యాప్‌లో చుంచుపల్లి మండలం చూపవడం లేదని తెలిపారు.
మ్యాపింగ్ అనేది తమ చేతుల్లో ఉండదని, హైదరాబాద్ లేదా ఢిల్లీ నుంచి జరగాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారమవుతుందని ఆశిస్తున్నామన్నారు.

## మండలంలోనే ఎరువులు ఇవ్వాలి




- మ్యాపింగ్ సమస్యను వెంటనే పరిష్కరించి చుంచుపల్లి మండలంలోనే ఎరువుల బుకింగ్, విక్రయ సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.
- ముఖ్యంగా చుంచుపల్లి తండా వద్ద గల కొత్తగూడెం పీఏసీఎస్‌లో యూరియా, డీఏపీ, 20:20 తదితర ఎరువులను తగినంత స్టాక్‌తో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## సెప్టెంబర్‌లో వర్షాలు తక్కువ.. ఎండలు ఎక్కువ



- సెప్టెంబర్‌లో తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఐఎండీ స్పష్టం చేసింది.
- దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని తాజా నివేదిక ద్వారా హెచ్చరించింది. సాధారణంగా ఈ నెలలో రావాల్సిన వర్షాల కంటే చాలా తక్కువగా పడే సూచనలు కనిపించాయి.
- దీర్ఘకాలిక సగటు పరిశీలనలో వర్షపాతం శాతం బాగా తగ్గిపోవచ్చని అధికారులు అంచనా వేశారు.

### వాతావరణ మార్పులకు ప్రధాన కారణాలు

పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులు వాతావరణ మార్పులకు ప్రధాన కారణమని ఐఎండీ వెల్లడించింది. ఈ ప్రత్యేక్ష పరిణామాల వల్ల దేశంలోని పలు ప్రాంతాలలో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉంది.

### వ్యవసాయంపై ప్రభావం

వర్షాభావ పరిస్థితులు కారణంగా వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. జలవనరులు అడుగంటడంతో పాటు తాగునీటి సరఫరాపై కూడా తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలు ప్రతి ఒక్కరూ నీటిని ఎంతో పొదుపుగా వినియోగించుకోవాలి. రైతులు తగిన వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం.

## మొక్కలకు 45 రోజుల "క్వారంటైన్"






దేశాన్ని కోవిడ్ మహమ్మారి పీడించినప్పుడు ఎక్కువగా వినిపించిన పదం 'క్వారంటైన్'. సాధారణంగా పెట్‌లు, ఇతర జంతువులను విదేశాలకు పంపించే క్రమంలో ఈ విధానాన్ని పాటిస్తారు. కానీ, వీటికే కాదండోయ్.. విదేశాల నుంచి తీసుకొచ్చే మొక్కలకూ 45 రోజుల క్వారంటైన్ ఉంటుంది! అసలు మొక్కలకు ఈ ఐసోలేషన్ ఎందుకు విధిస్తారో ఇప్పుడు తెలుసుకుందాం?

- తూర్పుగోదావరి జిల్లా కడియంలో పందలాది నర్సరీలు ఉన్నాయి, వాటిలో సుమారు పదింటికి అంతర్జాతీయ లైసెన్సులు ఉన్నాయి.
- చైనా, స్పెయిన్, మలేషియా, సింగపూర్, థాయిలాండ్, వియత్నాం వంటి దేశాల నుంచి సుమారు 50 వెరైటీలు దిగుమతి అవుతాయి.

### మొక్కలు దిగుమతి ప్రక్రియ ఇలా:

- విదేశాల నుంచి మొక్కలు దిగుమతి చేసుకోవడం అంటే అంత సులభమైన ప్రక్రియ అయితే కాదు.
- కస్టమ్స్ అధికారులు ఆమోదించిన వాటిని మాత్రమే తీసుకురావచ్చు.
- ఒక కంటైనర్‌ను బుక్ చేసుకోవడానికి కనీసం రూ.25 లక్షల వరకు కాషన్ సెక్యూరిటీ డిపాజిట్ అవసరం.
- ఏసీ కంటైనర్లలో చెన్నై, ముంబయి పోర్టులకు తీసుకువస్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నర్సరీలకు తరలిస్తారు.

### క్వారంటైన్ సెంటర్‌లో 45 రోజులు:

- 'ప్లాంట్ క్వారంటైన్ సెంటర్'లో కనీసం 45 రోజుల పాటు ఉంచుతారు. ఇండోర్, అవుట్‌డోర్ మొక్కలకు వేర్వేరుగా క్వారంటైన్ ఉంటుంది.
- కస్టమ్స్ అధికారులు సమగ్రంగా పరిశీలించి, చీడపీడలు లేవని నిర్ధారిస్తారు.
- అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఫోటోలను మ్యాపింగ్ చేస్తారు.
- క్వారంటైన్ ముగిసిన తర్వాత మాత్రమే వాటిని విక్రయానికి అనుమతి ఇస్తారు.